జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం | 03 | ఆగస్టు | 2025 | పేజీలు: 11



## రైతుల సంక్షేమమే ప్రధాని మోడీ
# ప్రభుత్వ ధ్యేయం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంపై రైతులతో సమావేశం

పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ సందేశం

ప్రపంచానికే బిక్ష పెట్టిన దేశం బిక్ష అడగదు

కరోనా వ్యాక్సిన్ తో ప్రజల్ని కాపాడిన ఘనత మోడీదే



**యాచారం, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడత 9.7 కోట్ల రైతులకు నరేంద్ర మోడీ చేతుల మీదుగా రూ.20,500 కోట్లు విడుదల చేసిన సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంపై రైతులతో నిర్వహించిన సమావేశంలో కేంద్ర గనుల ..మిగతా 2లో

## తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలను గుర్తించేది
# కాంగ్రెస్ ప్రభుత్వమే

తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**ధారూర్ ఆగస్ట్ 02(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద బడుగు బలహీన వర్గాలను గుర్తించేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు శనివారం వికారాబాద్ జిల్లాలోని మర్పల్లి, బంట్వారం,మండల కేంద్రాల్లో రేషన్ కార్డులు లేని లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కలేని విధంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని పకడ్బందీగా అమలుపరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. వికారాబాద్ జిల్లాలోని ..మిగతా 2లో

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు
# ప్రతి ఒక్కరిపై ఉండాలి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

వివిపి బ్రేక్ దర్శనంలో తిరుమలలో స్వామివారి దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్



**రాజేంద్రనగర్, ఆగష్టు 02 (ప్రజా జ్యోతి)** లిశ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ దంపతులు తన కుటుంబంతో సహా రామచంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం ఉదయం వివిపి బ్రేక్ సమయంలో తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ దంపతులకు తీర్థప్రసాదాలు శేష వస్త్రాన్ని అందజేసి ..మిగతా 2లో

# అర్హులందరికీ కొత్త కార్డులు మంజూరు

ఎమ్మెల్యే పద్మారావు గౌడ్..



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 2 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ను స్వాగతిస్తామని,అయితే అర్హులందరికీ కొత్త కార్డులను అందించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు.సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో సితాఫలమండీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో కొత్త రేషన్ కార్డులు రాష్ట్ర రవాణా శాఖ,జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి సుమారు 8వేల మంది కొత్త రేషన్ కార్డులకై ..మిగతా 2లో

# పెంచిన పింఛన్ ఇస్తావా! రాజీనామా చేసి ఇంటికి పోతావా

20 నెలలుగా పింఛన్ దారులను మోసం చేస్తున్న సీఎం

పెంచిన పింఛన్ ఇస్తలేరని ఆగస్టు 13న మహా గర్జన

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

చేవెళ్లలో పింఛన్ దారుల సన్నాహక సదస్సులో పాల్గొన్న మందకృష్ణ మాదిగ



**చేవెళ్ల ఆగస్టు 02(ప్రజా జ్యోతి):** పెంచిన ఆసరా పింఛన్లు ఇవ్వకుంటే వెంటనే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఆగస్టు13 న ప్రభుత్వం పెంచిన పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ మహాగర్జన ..మిగతా 2లో

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో వర్షాలు విరివిగా పడి రైతులకు పంటలు పుష్కలంగా పండి సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో కొనసాగేలా దీవించాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందన్నారు.

## అర్హులందరికీ కొత్త కార్డులు మంజూరు

**మొదటి పేజీ తరువాయి...**

దరఖాస్తు చేయగా ప్రస్తుతం1803 మందికి కొత్త కార్డులు జారీ చేస్తున్నారని,జీవనోపాధికి కారు డ్రైవింగ్ చేసే వారి పేర్లను తొలగించరాదని,అర్హులందరికీ కార్డులు జారీచేయాలని మంత్రిని కోరారు.సికింద్రాబాద్ నియోజకవర్గ అర్హులకు కొత్త కార్డులు లభించేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.సితాఫలమండిలో తమ నిరంతర శ్రమ కారణంగా ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజీ,డిగ్రీ కాలేజీ లు ఏర్పాటు అయ్యాయని,29కోట్ల 75లక్షల నిధులతో నూతన భవనాల నిర్మాణానికి అనుమతులు సాధించినప్పటికీ నిధులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిచి పోయాయని తెలిపారు.ముఖ్యమంత్రి సైతం అసెంబ్లీలో నిధుల మంజూరుకై ప్రకటించారని,కొత్త భవనాల నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు సితాఫలమండీ ప్రభుత్వ స్కూల్,కాలేజి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని నియోజకవర్గ ప్రజల పక్షాన మంత్రి కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన,కార్పొరేటర్లు సామల హేమ,రాసురి సునీత,కంది శైలజ,లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్,యువ నేత రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలను గుర్తించేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**మొదటి పేజీ తరువాయి...**

వికారాబాద్ మోమిన్ పేట మర్పల్లి,బంట్వారం,ధారూర్ మారుమూల గ్రామాలకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి రోడ్ల నిర్మాణం చేపట్టామని ఆయన సూచించారు.మర్పల్లి బంట్వరం మోమిన్ పేట ప్రాంతాల్లో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధిపరిచి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన అన్నారు.గ్రామాల్లో ఉన్నటువంటి చెరువులన్నీ మరమ్మత్తులు చేసి సాగునీటి రంగానికి అభివృద్ధి చేస్తామని వ్యవసాయదారులకు వ్యవసాయం సునాయాసంగా చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు.రుణమాఫీ రైతు భరోసా వంటి పథకాలతో రైతులు సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్,వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, సహకార సంఘం వైస్ చైర్మన్ పసియోద్దీన్,జిల్లా ఉపాధ్యక్షులు గణేష్,బంట్వరం తహసీల్దార్ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచారం వెంకటేశం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రభాకర్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి గారి జగదీశ్వర్,సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ చామల రఘుపతి రెడ్డి,రామేశ్వర్,రాచన్న,శేఖర్ యాదవ్,నర్సింలు యాదవ్,సర్వేష్, రఫీ,వెంకట్ రెడ్డి,అశోక్ రెడ్డి,మహేష్ పాండు,మక్బూల్,ఈశ్వర్,రమేష్ పవర్, తహసిల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో సిటి జయరాం,స్పెషల్ ఆఫీసర్ మోహన్ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రధాని మోడీ ప్రభుత్వ ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి...**

బొగ్గుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, వ్యవసాయ శాఖ డైరెక్టర్వీ.కె.సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా, ఆర్డిఓ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ సందేశాన్ని వీక్షించారు. అనంతరం మంత్రి పీఎం కిసాన్ పథకం ఉద్దేశాలు, ప్రయోజనాలు, దేశీయ వ్యవసాయాభివృద్ధిలో కిసాన్ సమ్మాన్ నిధి పాత్రపై రైతులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష లబ్ధి పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.3.69 లక్షల కోట్లు రైతుల ఖాతాలలో జమ చేయబడి, 19 విడతలలో విజయవంతంగా అమలైనట్లు పేర్కొన్నారు. ఈ పథకం లక్షలాది రైతులకు ఆర్థిక బలాన్ని అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు.

కిసాన్ క్రెడిట్ కార్డు, పంటల సమగ్ర భీమా పథకం ఇలా అనేకమైన పథకాలతో రైతుల సంక్షేమం కోసం మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నేడు బ్యాంకులన్నీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నాయని బ్యాంకుల ద్వారా అనేకమంది పొదుపు సంఘాల మహిళలకు ఎక్కడ కూడా ఆలస్యం కాకుండా పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటుందన్నారు. జాతీయ





రహదారులు, ప్రధానమంత్రి సడక్ యోజన, రైతుల సంక్షేమం, పొదుపు సంఘాల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, చివరకు రక్షణ రంగం, సైనిక శక్తి సైతం ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ సై అంటే సై అనేలా దేశం ముందుకెళ్తూ ఉంటే అభివృద్ధి చెందిన దేశాలు సహించలేకపోతున్నాయన్నారు. భారతదేశం ఎప్పుడు కూడా అప్పుల కోసం రావాలని, రక్షణ సహాయం కోసం రావాలని ఆరోగ్య సదుపాయాల కోసం, దేశం ఎప్పుడు కూడా తమ ముందు చెయ్యి చాచి నిలబడాలని అభివృద్ధి చెందిన దేశాలు అనుకుంటున్నాయని అన్నారు. కానీ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎప్పుడు చేయి చాపి నిలబడదని అన్నారు. ప్రపంచానికే బిక్ష పెట్టిన దేశం బిక్ష అడగదు కానీ బిక్షపెడుతుందని అన్నారు. కనిపించని రోగం కరోనా ప్రజల మధ్య ఉధృతమైనప్పుడు నరేంద్ర మోడీ నాయకత్వంలో కరోనా కష్టకాలంలో వ్యాక్సిన్ రూపొందించి 150 కోట్ల ప్రజలకు రెండు పర్యాయాలు వ్యాక్సిన్ అందజేసి దేశ ప్రజల ప్రాణాలు కాపాడిన ఘనత ప్రధాని మోడీకి దక్కిందన్నారు. అమెరికా లాంటి దేశాలు ఏ ఒక్క దేశానికి మందులు ఇవ్వలేదని తెలంగాణ హైదరాబాదులో రూపొందించిన కరోనా వ్యాక్సిన్ ను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి చేసిన ఘనత మన దేశానిది అన్నారు. గతంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ఏ దేశం సాయం అందిస్తుందా అని ఎదురుచూసే వాళ్ళమని ప్రస్తుతం దేశం అలాంటి దయనీయమైన పరిస్థితుల్లో లేదని అన్నారు. దేశం పాల ఉత్పత్తిలో నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. మన దేశంలో రైతులు ఉత్పత్తి చేసిన పాల పౌడర్ ను అనేక పేద దేశాలకు ఎగుమతి చేస్తున్నామని అన్నారు. ప్రధాని మోడీ చెప్పిన విధంగా దేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నాలుగవ స్థానంలో ఉందని ఒక స్థానం ముందుకు వచ్చి మూడవ ఆర్థిక అతిపెద్ద దేశంగా ఉండబోతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, స్టేట్ కిసాన్ మోర్చా ప్రెసిడెంట్ కొండపల్లి శ్రీధర్ రెడ్డి, అంజయ్య యాదవ్ కె విజయ్ కుమార్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెంచిన పింఛన్ ఇస్తావా! రాజీనామా చేసి ఇంటికి పోతావా

**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమాన్ని జరుపుతున్నామని అందులో భాగంగా చేవెళ్ల, రాజేంద్రనగర్ నియోజకవర్గాల వికలాంగుల చేయూత పింఛన్ దారుల మహా గర్జన సన్నాహక సదస్సును చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా వికలాంగులకు 6000 పింఛన్, వృద్ధులకు 4000 పింఛన్ ఇస్తామని మాట తప్పారని ప్రభుత్వంపై మండిపడ్డారు. 20 నెలలైనా ప్రభుత్వం పెంచిన పింఛన్లను ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పెంచిన పింఛన్లు ఇవ్వకపోవడంతో ప్రతి పింఛన్దారులు 40 వేలు ఇప్పటివరకు నష్టపోయారని అన్నారు. పెంచిన పింఛన్లు ప్రభుత్వం ఇవ్వడం లేదని ప్రతిపక్షం అడగడం లేదని అన్నారు. పెంచిన పింఛన్ ఇవ్వకపోవడం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులను వృద్ధులను చేయూత పింఛన్ దారులను మోసం చేయడమేనని అన్నారు. ఇప్పటివరకు కొత్తగా పింఛన్దారులు 5 లక్షలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకి ఎమ్మార్పీఎస్ వికలాంగుల పక్షాన పింఛన్లు పెంచాలని అడగగా వృద్ధులకు వితంతువులకు 4 వేలు వికలాంగులకు 6000 పెంచిన పింఛన్లు ఇస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్దారులకు ఇవ్వాల్సిన నిధులు 20 వేల కోట్లు రైతు రుణమాఫీకి కేటాయించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ భూస్వాముల కుటుంబాలలో పుట్టిన వారని నేను మాత్రం పేదింటి కుటుంబంలో పుట్టిన వాడిగా పింఛన్ల కోసం అనేక ఉద్యమాలు చేశానని అన్నారు. పింఛన్ ఆధారిత కుటుంబాలు రాష్ట్రంలో చాలానే ఉన్నాయని వారిని ఆదుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలుగా వికలాంగుల కోసం 12 సంవత్సరాలు వృద్ధులు వితంతుల కోసం గుండె ఆపరేషన్ల కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేశామని అన్నారు. వృద్ధుల కోసం వికలాంగుల కోసం వారికి పెంచిన పింఛన్ ఇవ్వాలని వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తానన్నారు. తల్లిదండ్రులను పట్టించుకోని వారికోసం నేను పెద్ద కొడుకుగా మారి వారికి పింఛన్ కోసం పోరాటం చేశానని గుర్తు చేశారు. వృద్ధులు వితంతువులు వికలాంగులు కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులు బోదకాలు వ్యాధిగ్రస్తులు చేయూత పింఛన్దారుల ఓట్లేస్తే మీరు సీఎంలు మంత్రులు ఎమ్మెల్యేలు అయ్యి మీ జీతాలు పెంచుకున్నారు కానీ పెంచిన పింఛన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాలను పాలకులను ఆనాడే



ప్రశ్నించానన్నారు. రాష్ట్రంలో పెరిగిన పింఛన్లు ఎమ్మార్పీఎస్ పోరాట సమయంలో ఫలితమేనని అన్నారు. ఆగస్టు 13 న హైదరాబాద్ మహానగరంలో కాంగ్రెస్ పార్టీ పెరిగిన పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహా గర్జన నిర్వహిస్తున్నామని ఈ మహా గర్జన విజయవంతంకై ప్రతి జిల్లాలో సన్నాహక సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పెంచిన పింఛన్లు ఇవ్వకపోతే రాజీనామా చేసి ఇంటికి వెళ్ళని సీఎంకు సూచించారు. మహాగర్జన విజయవంతంకై ప్రతి గ్రామం నుంచి వృద్ధులు వితంతువులు వికలాంగులు బీడీ కార్మికులు హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు బోదకాలు వ్యాధిగ్రస్తులు నరాల బలహీనత వ్యాధిగ్రస్తులు అందరూ లక్షలాదిగా తరలివచ్చి మహా గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, వికలాంగుల నాయకులు పింఛన్దారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు పత్రాలతో ప్లాట్ల కబ్జాకు యత్నం

**అధికార పార్టీ నాయకుల పేర్లతో దిలీప్ రెడ్డి బెదిరింపులు.**

**విలేకరుల సమావేశం విష్ణుపురి,శ్రీపాద కాలనీ ప్లాట్ల బాధితులు.**




**మేడిపల్లి (ప్రజా జ్యోతి) ఆగస్టు 02 :** ఫోర్జరీ పత్రాలతో మా ప్లాట్లను కబ్జా చేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని విష్ణుపురి,శ్రీపాద కాలనీ ప్లాట్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌లో బాధితులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విష్ణుపురి,శ్రీపాద కాలనీలో సర్వేనెంబర్ 79/అ,124అ,125/అ,126/అ,122/అ లో భూ యజమానుల నుండి పోగుల నరసింహారెడ్డి జిపిఏ తీసుకున్ని ప్లాట్లు చేసి అమ్మగా మేము ప్లాట్లను కొనుగోలు చేశాము. వాటికి ప్రభుత్వ నిబంధనల మేరకు ఎల్ఆర్ఎస్, మున్సిపల్ పర్మిషన్ తీసుకొని నిర్మాణం చేసుకోవడానికి మేము మా స్థలం దగ్గరకు వెళ్లగా జమాల్, కాశీం భూ యజమాన ులతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకొని దిలీప్ రెడ్డి అనే వ్యక్తి కొంతమంది గుండాలతో చంపుతామని బెదిరించి మాపై దౌర్జన్యం చేస్తుండగా 100కు కాల్ చేసి పోలీసులను ఆశ్రయించగా మొబైల్ వాహనం లో వచ్చిన పోలీసులు అక్రమార్కులకే వత్తాసు పలికి వారికే సహకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి పలుమార్లు పిఎస్ లో ఫిర్యాదు చేసి కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకున్న పోలీసులు వారికే వత్తాసు పలుకుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా మాకు ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం చేసి మా ప్లాట్లను మాకు దక్కేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తోట శ్రీనివాస్ రెడ్డి, ధర్మారావు,కే వెంకటయ్య,రామారావు,జె.యన్.గౌడ్,ఎస్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

**పోలిసులే దగ్గర ఉండి కబ్జా దారులకు సపోర్ట్ చేస్తున్నారు**

మాకు న్యాయం చేయమని స్థానిక పోలీసులను ఆశ్రయించగా పోలిసులే దగ్గర ఉండి కబ్జా దారులకు సపోర్ట్ చేస్తున్నారని కాలనీ వాసులు వాపోయారు. మేడిపల్లి సీఐ మమ్ములను నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎక్కడ చెప్పుకుంటారో నా ఇష్టం వచ్చినట్లు చేస్తానని అన్నాడని కాలనీ వాసులు తెలిపారు. రక్షణ కల్పించవల్సిన పోలిసులే కబ్జా దారులకు సపోర్ట్ చేస్తే మేము ఎవరి చెప్పుకోవాలే తెలియడం లేదని అందుకే మీడియా ఆశ్రయించామని తెలిపారు...

**ఆరోపణలు అవాస్తవం- మేడిపల్లి సీఐ అర్ గోవింద్ రెడ్డి**

స్థలం వివాదం విషయంలో మేం ఎవరికి మద్దతు ఇవ్వలేదు ఘర్షణ వాతావరణం రాకుండా ఇతరులకు ఇబ్బంది కలుగకుండా పరిష్కారం చేసుకోవాలని ఇరు వర్గాలకు చెప్పటం జరిగింది. ఈ విషయంలో మాకు ఎవరి వత్తిడి లేదు మేం చట్టపరంగా మా విధులను సక్రమంగా నిర్వహించడం జరుగుతుంది.

# సరస్వతి విద్యా మందిర్‌లో ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

**మిరియాల రాఘవరావు**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలో భారత జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 149వ జయంతి వేడుకలు చందానగర్‌లోని సరస్వతి విద్యా మందిర్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాం శాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ బిల్డర్, సమాజ సేవకులు మిరియాల రాఘవరావు, మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముఖ్య అతిథి మిరియాల రాఘవ రావు జాతీయ పతాక ప్రాముఖ్యతను వివరించగా,ఆయన కుమారుడు ప్రీతం విద్యార్థులలో దేశభక్తిని ప్రేరేపిస్తూ చక్కటి సందేశాన్నిచ్చారు.విద్యార్థి దశలో క్రమశిక్షణ, దేశభక్తి ఎంత ముఖ్యమో ఆయన నొక్కి చెప్పారు. పింగళి వెంకయ్య జీవిత విశేషాలను, దేశానికి ఆయన చేసిన సేవలను హృద్యంగా వివరించి, విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో అతిథులుగా దుర్గా మహేశ్వర, పాఠశాల సెక్రటరీ రఘునందన్ రెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీరామ చంద్రారెడ్డి, కోశాధికారి నాగభూషణరావు, సభ్యులు సుదీప్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు అరుణ, పరదేశి నాయుడు, సాయి పాల్గొన్నారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.ఈ వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తిని,జాతీయ స్ఫూర్తిని పెంపొందించాయి. ఈ కార్యక్రమంలో మిరియాల ట్రస్ట్ సభ్యులు సరస్వతి శిశు మదిర్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అస్వస్థకు గురైన శంకర్ రెడ్డి అమోర్ ఆసుపత్రిలో హఠాత్ మరణం

**సంతాపం తెలిపిన అరుణ్ గురు స్వామి, వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**కూకట్ పల్లి, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ అంజయ్య నగర్ లో నివాసముంటున్న పంచ గిరీష భక్త సమాజ్ సభ్యులు మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి శిష్యుడు శంకర్ రెడ్డి స్వామి శనివారం తీవ్ర అస్వస్థతకు గురై గుండెపోటుతో అమోర్ హాస్పిటల్ లో హఠాత్ మరణం (అకాల మరణం) చెందారు. విషయం తెలిసిన వెంటనే అఖిలభారత అయ్యప్ప స్వామి భక్త సంఘం అధ్యక్షులు మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అమోర్ హాస్పిటల్ ను సందర్శించి శంకర్ రెడ్డి పార్థివ దేహాన్ని చూసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి శంకర్ రెడ్డి అకాల మరణం పట్ల చింతిస్తూ సానుభూతి ప్రకటించి సంతాపం తెలియజేశారు.

## అల్ ఇండియా క్లాసికల్ డాన్స్ పోటిల్లో ద్వితీయ స్థానంలో ప్రదీక్ష

**శాలువాతో సన్మానించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కాలనీ లో నివాసముండే వినోద్, వరలక్ష్మి దంపతుల కుమార్తె ప్రదీక్ష కేరళ రాష్ట్రంలో జరిగిన అల్ ఇండియా క్లాసికల్ డాన్స్ పోటిల్లో ధ్వితీయ స్థానంలో నిలిచిన సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చిన్నారిని శాలువతో సన్మానించి అభినందించారు. మానసా స్కూల్ ఆఫ్ డాన్స్ అకాడమీ ప్రణవి మేడం సహకారంతో చిన్నారి ప్రదీక్ష ఈ ఘనత సాధించడం జరిగిందని తల్లితండ్రులు తెలియచేసారు. కార్యక్రమంలో జగదీష్, మోజెస్, సత్యనారాయణ, లింగం, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 02 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు సమర్థవంతంగా పని చేయాలని పార్టీ వాణిని ప్రజల్లో బలంగా వినిపించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన నియోజకవర్గానికి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలతో కూకట్ పల్లి నియోజకవర్గ శ్రీహేమదుర్గా భవన్ లో గల కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమం సోషల్ మీడియా ద్వారానే ఎక్కువగా ప్రజలకు చేరుతుందని అలాంటి మీడియాను ఒక ఆయుధంలా ఉపయోగించి పార్టీ వాయిస్ ను ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకుచేరవేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అయన కమిటీ సభ్యులు నుండి సలహాలు, సూచనలు తీసుకున్నారు. త్వరలోనే నియోజక వర్గానికి సంబంధించి కొత్త కమిటీని నియమిస్తామన్నారు.

## చదువుల ఒత్తిడితో పాఠశాల నుంచి పారిపోయిన బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చిన బాలనగర్ సీఐ






**బాలానగర్, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి) :**చదువుల ఒత్తిడిని తట్టుకోలేక పాఠశాల నుంచి పారిపోయిన ఓ 12 ఏళ్ల బాలికను బాలానగర్ సీఐ నర్సింహా రాజు రక్షించి ఆమె తల్లికి అప్పగించారు. ఈ సంఘటన శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం చింతల్ చెరుకుపల్లి కాలనీకి చెందిన శివారెడ్డి, నాగలక్ష్మి దంపతుల కుమార్తె చంద్రిక (12), లిటిల్ స్కాలర్ హైస్కూల్లో 6వ తరగతి చదువుతోంది. శనివారం ఉదయం తల్లిదండ్రులు పనికి వెళ్లగా చంద్రిక స్కూల్‌కు బయలుదేరింది. అయితే సరిగా మార్కులు రావడం లేదని ఉపాధ్యాయులు మందలించడంతో మనస్తాపం చెందిన బాలిక స్కూల్‌కు వెళ్లకుండా ఒంటరిగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తోంది. ఈ క్రమంలో అటుగా వెళ్తున్న సీఐ నర్సింహా రాజు ఫుట్‌పాత్‌పై రోదిస్తూ వెళ్తున్న బాలికను గమనించి ఆపారు. ఆమెతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బాలిక తల్లి నాగలక్ష్మిని పిలిపించి, బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లికి అప్పగించారు. సీఐ నర్సింహా రాజు సమయస్ఫూర్తితో వ్యవహరించడంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## విద్యార్థి దశనుండి నాయకత్వ లక్షణాలు

# అలవర్చుకోవాలి

**నూతన క్యాబినెట్ సభ్యులను అభినందిస్తున్న మాజీ ఆర్మీ మేజర్ డాక్టర్ .నారాయణ . ఎస్ కె. రెడ్డి .**




**సికింద్రాబాద్/ కంటోన్మెంట్ ఆగష్టు.2 .(ప్రజా జ్యోతి ):** విద్యార్థి దశనుండి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి అని ఆవిధంగా తల్లిదండ్రులు ఉపాధాయులు తమ పిల్లలను ప్రోత్సహించాలని మాజీ ఆర్మీ మేజర్, డాక్టర్ వి ఏ .నారాయణ . అన్నారు , బోయినపల్లి లోని సి ఏం ఆర్ హై స్కూల్ ఇన్వెస్టిచర్ వేడుక లు శనివారం ఉల్లసంఘ ఉత్సాహంగా జరిగాయి ఈ కార్యక్రమానికి మాజీ ఆర్మీ మేజర్ డాక్టర్ వి ఏ .నారాయణ , ముఖ్య అతిధిగా పాల్గున్నారు , ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన మార్చ్ ఫస్ట్ తో గౌరవవందనం ను స్వీకరించారు, అనంతరం నూతనంగా ఎన్నికైన పాఠశాల కెప్టెన్ , వైస్ కెప్టెన్ లతోపాటూ కేబినెట్ సభ్యులకు పాటశాల జండాలను జాతీయ జండాలనుఅందజేసి అభినందించారు ఈ క్రమం లో విద్యార్థులు చేసిన పలు విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .. ఇన్వెస్టిచర్ వేడుక విద్యార్థులకు తమపై నమ్మకం ఉంచుకోవడానికి మరియు వారి



సామర్థ్యాలను గుర్తించడానికి సహాయపడుతుంది అని ఈ వేడుక పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయుల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి దోహద పడుతున్నదన్నారు . విద్యార్థులకు నాయకత్వ పాత్రలను స్వీకరించడానికి , వారి బాధ్యతలను అర్థం చేసుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. అని ఇన్వెస్టిచర్ వేడుక అనేది పాఠశాలల్లో విద్యార్థి నాయకులకు అధికా రాలు , బాధ్యతలు అప్పగించే ఒక కార్యక్రమం. ఇది ఒక ముఖ్యమైన సంఘటన, ఇది విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందిం చడానికి మరియు పాఠశాల సంఘాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగ పదుతున్నదని అన్నారు కార్యక్రమం లో పాటశాల డైరెక్టర్ ఎస్.కె .రెడ్డి , ప్రిన్సిపాల్ సునీత , పాఠశాల ఉపాధాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గున్నారు .

## బాలాపూర్ జర్నలిస్టు సంతోష్‌కు దక్కిన అరుదైన గౌరవం







**మహేశ్వరం,ఆగస్టు 02,(ప్రజా జ్యోతి)** రిపోర్టర్ వృత్తిలో అంకితభావం, సామాజిక సేవ, అనాధల పట్ల ఆప్యాయత, మూగజీవాల పట్ల మమకారంతో విశేష సేవలు చేపట్టడంలో భాగంగా బాలాపూర్ రిపోర్టర్ హెరిఒల్ల సంతోష్ కుమార్ కు ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ ఆధ్వర్యంలో డాక్టరేట్ ఆఫ్ సోషల్ సర్వీస్, ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యంగ్ ఎంటర్ పీనియర్ నెల్సన్ మండేలా ఎక్సలెన్సీ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాభార్జన లేకుండా సేవే మార్గంగా విశేష సేవలు అందిస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహం అందించడంతో వారికి మరింత బాధ్యత, సేవ చేయాలని మార్గాన్ని రెట్టింపు చేస్తాయన్నారు. గౌరవ డాక్టర్ అవార్డుతో సత్కరించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ నిర్వాహకులు డాక్టర్ పి. వి. పి అంజనీకుమారి, డాక్టర్ అల్లూరి విల్సన్, గౌరవ ముఖ్య అతిథులు ఫిలిం యాక్టర్, ( మా ఈ.సీ ) మెంబర్ డాక్టర్ చింతకుంట మాణిక్ రావు, సీనియర్ జర్నలిస్ట్ హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ, ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకురాలు డాక్టర్ ఎన్. ఇందిరా గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారి దయతో సుభిక్షంగా ఉండాలి

**శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపు.**

**అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్.**



**మేడిపల్లి ఆగస్టు 02,((ప్రజా జ్యోతి) :-** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బోనాల జాతరకు ఆహ్వానం పలుకుతూ పలారం బండి కార్యక్రమం చేపడుతున్న బోడుప్పల్ శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు కొత్త శ్రీకాంత్ యాదవ్ , ప్రధాన కార్యదర్శి జడిగె సుధాకర్ యాదవ్ వారు ఆదివారం సాయంత్రం శ్రీశ్రీశ్రీ బంగారం మైసమ్మ దేవాలయం నుండి బయలుదేరునని దీనికిగాను ప్రజా ప్రతినిధులకు, బోడుప్పల్ ప్రజానీకానికి సగర్వంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ అమ్మలగన్నా అమ్మ చల్లని చూపు దీవెనలు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆ అమ్మవారి పలారం బండి ఊరేగింపు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు, సలహాదారులు, కమిటీ మెంబర్స్ ఈగ వెంకటేష్ ముదిరాజ్, శ్రీరాములు, రమేష్,తలరి కృష్ణ యాదవ్,ముదిగొండ బిక్షపతి, కొత్త శ్రీశైలం యాదవ్, దాసరి రమేష్ యాదవ్, శ్రీరాములు, మహేష్ , కాటేపల్లి సత్యం రెడ్డి, కళారి వెంకటేష్ యాదవ్, కటారి అశోక్ యాదవ్, జనిగే వెంకటేష్ యాదవ్, కొత్త వినోద్ యాదవ్, ఈగ మల్లేష్ ముదిరాజ్ ,తలారి మల్లేష్ యాదవ్, బజార్ కిరణ్ గౌడ్ లు ఆహ్వానం పలికారు.

# ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

### ఈనెల 5న మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ

### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం,ఆగస్టు 02,(ప్రజా జ్యోతి)** ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డులను ఈనెల 5న ఉదయం 10 గంటలకు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి ఐటీశాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పంపిణీ చేస్తారని కాంగ్రెస్ నేత మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కె ఎల్ ఆర్ మాట్లాడుతూ గత 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. పుట్టిన పిల్లల పేర్లు సైతం నమోదు చేసేందుకు గత గులాబీ ప్రభుత్వం వెనకాడిం దన్నారు. ఆడపిల్లలు పుట్టినింటి నుంచి మెట్టినింటికి వెళ్లినా రేషన్ కార్డులు అప్ డేట్ చేయకపోవటం వల్ల ఉచిత బియ్యం అందక పేదలు ఇబ్బందులు పడ్డారని కిచ్చెన్న గుర్తు చేశారు.బాలాపూర్ మండలానికి 8వేల 547, కందుకూర్ 63, మహేశ్వరం మండలానికి 3 వేల 309 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లు మినహా దాదాపు 12 వేల కొత్త కార్డులు మంజూరు అయ్యాయి.అలాగే అత్తారింటికి వచ్చిన మహిళలు, పుట్టిన పిల్లల పేర్ల నమోదు, అప్ డేట్ అయిన రేషన్ కార్డుల మొత్తం బాలాపూర్ మండలంలో 1353, కందుకూర్ లో 114, మహేశ్వరం మండలంలో 297 మంది పాత రేషన్ కార్డులు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు పంపిణీ చేసిన తర్వాత ఇందిరమ్మ కమిటీ సభ్యులు రేషన్ కార్డుల లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేయాలని కేఎల్ఆర్ సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ సహా ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడవాడానా ప్రజలకు అవగాహన కల్పించాలని కిచ్చెన్న కోరారు. రేషన్ కార్డు లబ్ధిదారు లందరినీ మంత్రి శ్రీధర్ బాబు సభకు తీసుకురా వాలని ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్ నేతలకు సూచించారు.అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు రాకపోతే అప్ డేట్ కాకున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.కొత్త రేషన్ కార్డులు సన్నబియ్యం పంపిణీ నిరంతర ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని కేఎల్ఆర్ తెలిపారు.

## మీర్పేట్ నూతన సీఐ శంకర్ నాయక్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 02,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ పోలీస్ స్టేషన్ కి నూతనంగా సీఐ గా బాధ్యతలు చేపట్టిన శంకర్ నాయక్ ని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20 డివిజన్ మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డల ఎదుగుదలకు తల్లిపాలే శ్రేష్టమైనవి

### అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**యాచారం, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నానక్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. “స్థిరమైన మద్దతు ఇచ్చే వ్యవ స్థలను ఏర్పరిచి తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దాం” అన్న ఈ ఏడాది డబ్ల్యూహెచ్ఓ అంశం మేరకు వారోత్సవాలు నిర్వహించారు. వారోత్సవాలపై తల్లులకు గర్భిణీలకు అవగాహన కల్పించారు. పాల్గొన్న వారు మాట్లా డారు. తల్లిపాలు శిశువుల ఆరోగ్యరక్షణలో అత్యంత ప్రభావ వంతమైనవని అన్నారు. తల్లిపాలు పిల్లలల్లో విరేచనాలు, న్యూమోనియా వంటి వ్యాధుల నుండి రక్షణ నిస్తాయన్నారు. అధిక బరువు మధుమేహం వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తల్లిపాలు దోహదపడుతాయన్నారు. బిడ్డల ఎదుగు దలకు తల్లిపాలే శ్రేష్టమైనవి అన్నారు. బిడ్డలకు రెండేళ్ల వయసు వచ్చే వరకు తల్లిపాలు ఇవ్వాలని ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు పోషక ఆహారం ఇవ్వడం వల్ల బిడ్డలు ఆరోగ్యవం తంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ వినీతా దేవి, సూపర్వైజర్ పి. తులసి, ఏఎన్ఎంలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## పహాడి షరీఫ్ నూతన సిఐ రాఘవేందర్ రెడ్డి సన్మానించిన హర్షగూడ ఉప సర్పంచ్ జే రవి నాయక్



**మహేశ్వరం,ఆగస్టు 02,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ నూతన సి ఐ గా ఎస్ రాఘ వేందర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భ ంగా హర్షగూడ ఉప సర్పంచ్ జే రవి నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.సిఐ రాఘవేందర్ రెడ్డి పోలీస్ స్టేషన్ కు వచ్చే పేద ప్రజలకు ప్రతి ఒక్కరి కి న్యాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. సిఐ రాఘవేందర్ రెడ్డి మంచి తనం మానవత్వంతో అందరికీ న్యాయం చేస్తూ ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హర్షగూడ ఉపసర్పంచ్ జే రవి నాయక్, వర్త్య రాజు నాయక్, హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం పేరుతో ముస్లింలకు న్యాయం బీసీలకు అన్యాయం



### ఓబీసీ మోర్చా మహా దర్నా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి

**మహేశ్వరం, ఆగస్టు 02,(ప్రజా జ్యోతి)** 42 శాతం పేరుతో ముస్లింలకు న్యాయం బీసీలకు అన్యాయం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర నాయ కుడు కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. బీసీలకు 42 శాతం అని చెబుతూనే ముస్లింలకు 10 శాతం ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. కులం రిజర్వేషన్లలో మతాన్ని ఎలా చేరుస్తారని ఆయన ప్రశ్నించారు. ఇదంతా ముస్లింలకు న్యాయం చేయడానికి అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ చేస్తు ందని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ ధర్నా చౌక్ లో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం పేరుతో 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ లకు చేస్తున్న మోసానికి వ్యతిరేకంగా బిజెపి ఓబీసీ మోర్చామహా దర్నా కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర సీనియర్ కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ సండిప్ కుమార్, ఆర్ శేఖర్ రెడ్డి, కాసోజు జనార్దన్, నర్సింగ్ రావు, ఆర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాంచందర్ రావు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి , ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా కే లక్ష్మణ్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్,మనోహర్ రెడ్డి , ఎన్వీఎస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎంఈఓ హబీబ్ అహ్మద్



**కుల్కచర్ల మండలం ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండలం వీరంపల్లి గ్రామంలో ఉన్న పాఠశాలను ఎంఈఓ హబీబ్ అహ్మద్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది పిల్లలకు చదువు పైన శ్రద్ధ మరియు క్రమశిక్షణ ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షులు చింతకాయల జంగయ్య ముదిరాజ్ మరియు గ్రామ ప్రజలు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రేటర్ హైదరాబాద్ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్**

**జిహెచ్ఎంసీ అధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్**



**శేరిలింగంపల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని జిహెచ్ఎంసీ ఆధ్వర్యంలో హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీ, సాయి నగర్ హాఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్,డిప్యూటీ కమిషనర్ శశిరేఖ తో కలిసి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీలో పాదయాత్ర నిర్వహించి,జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు,అలాగే బస్తీలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు,సమస్యలపై ప్రజలను ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .శానిటేషన్,ఉబిడి,ఎంటో మాలజీ,టౌన్ ప్లానింగ్,ఎలక్ట్రికల్ ఇతర అధికారుల సమన్వ యంతో శానిటేషన్ డ్రైవ్ ద్వారా గ్రేటర్ హైదరాబాద్ పూర్తి సిబంధి సమన్వయంతో పనిచేస్తుందని,తీవ్ర శుభ్రత,డెంగ్యూ నియంత్రణపణిచేరు ప్రాంతాల క్లీనప్,ప్రజల భాగస్వామ్యం ద్వారా హెచ్చిరి మానవ ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టడం ఈ డ్రైవ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి,బాలింగ్ యాదగిరి గౌడ్,కనక మమిడి నరేందర్ గౌడ్,సయ్యద్ తెహేర్ హుస్సేన్,సంజు, సాగర్,కామోజీ,ముజీబ్,డేవిడ్,హనీఫ్,పాషా,జమీర్,నదీమ్,పద్మా రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్యను పూర్తిస్థాయిలో పటిష్టం చేస్తాం

**నూతన ఏపీఎం రవీందర్**

**మహిళలు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందేలా కృషి**

**వివోఏల యూనియన్ ఆధ్వర్యంలో ఏపీఎంకు సన్మానం**



**యాచారం, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** మండల నూతన ఏపీఎంగా రవీందర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మండలం ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న సాంబశివుడు బదిలీపై ఇబ్రహీంపట్నం వెళ్లడంతో ఇబ్రహీంపట్నంలో ఏపీఎంగా విధులు నిర్వహించిన రవీందర్ బదిలీపై యాచారం వచ్చారు. నూతన ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన రవీందర్ ను వివోఏల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీఎం రవీందర్ మాట్లాడుతూ మండల మహిళా సమాఖ్యను పూర్తిస్థాయిలో పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకు కిందిస్థాయిలో పనిచేస్తున్న వివోఏలు, సీసీల సహకారం అవసరమని అన్నారు. కార్యక్రమంలో వివోఏల ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గారెల సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి గుండెల్లి రామకృష్ణ, మండల యూనియన్ ఉపాధ్యక్షులు కట్టెల జంగయ్య, వరలక్ష్మి మరియు వివోఏలు శోభ, సాబీరా, విజయ,జ్యోతి, శామంత, ఉమా మరియు యాచారం మండల అకౌంటెంట్ శేఖర్ పాల్గొన్నారు.

# కోకాపేట శ్రేష్ఠ విల్లలో గందరగోళం, ఉద్రిక్తత

**అద్దెదారులపై సొసైటీ అసోసియేషన్ నాయకుల దౌర్జన్యం**

**అద్దెదారులపై అసోసియేషన్ నాయకుల దాడికి యత్నం**

**విల్లలో భారీగా విద్యుత్ సౌర్యం జరుగుతుందని ఆరోపణలు**



**రాజేంద్రనగర్, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేటలో ఉన్న శ్రేష్ఠ విల్లాస్ లో ఒక్కసారిగా అసోసియేషన్ నాయకులకు, అద్దెదారుల మధ్య గొడవ తీవ్ర ఉద్రిత పరిస్థితులకు నెలకొంది. శ్రేష్ఠ విల్ఆస్ లో అద్దెకుంటున్న వారిపై అసోసియేషన్ నాయకులు దౌర్జన్యానికి పాల్పడుతూ బౌన్సర్లతో బెదిరింపులకు దిగుతున్నారని విల్లాస్ లో ఉంటున్న అద్దె దారులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్డర్స్ కి, ల్యాండ్ ఓనర్స్ మధ్య అద్దెదారులను ఇబ్బంది పెట్ట డం అసోసియేషన్ నాయకులకు తగదని ఈ సంద ర్భంగా అద్దెకుంటున్న దేశ్ కాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.అద్దె దారులను బెదిరిస్తూ ప్రవేట్ బౌన్సర్లతో అడ్డుకుంటున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జరిగిన వాగ్ వివాద తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. జ్యేష్ఠ విల్లాస్ లో ఓ విల్లాలో అద్దెకు ఉంటున్న దేశ్ కాంత్ రెడ్డి తన ఇంటికి తరచూ పవర్ కట్ చేయ డం పని మనుషులను ఇంట్లోకి రాకుండా గేటు వద్ద అడ్డుకోవడం తదితర అంశాలపై సొసైటీ నాయకులను సభ్యులను ప్రశ్నించారు ఈ సంద ర్భంగా సొసైటీ కార్యదర్శి విక్రాంత్,

దేశ్ కాంత్ రెడ్డి పై ఆయనను అసభ్య పదజాలంతో దూషించి దాడికి అందించినట్లు బాధితులు ఆరోపించాడు. విల్లాస్ లో కమర్షియల్ మీటర్లు ఉండాల్సిన చోట రెసిడెన్షియల్ మీటర్లు పెట్టి పెద్ద ఎత్తున విద్యుత్ దొంగతనానికి పాల్పడుతున్నారని దీని వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల్లో ఆదాయం గండిపడుతుందని స్థానికులు ఆరోపించారు. ఇరు వర్గాలు నార్సింగ్ పోలీస్స్టేషన్లో పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు అద్దెదారు దేశ్ కాంత్ రెడ్డి తమకు న్యాయం చేయాలని మీడియా ఎదుట వాపోయారు. పోలీసులు దీనిపై ఇరువురుగాల ఫిర్యాదు ఆధారంగా పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నారు.






# వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాస పూజలు

**పుదీనా ఆకుల మాలలతో ప్రత్యేక అలంకారం తో దర్శనం యిచ్చిన బోయినపల్లి వెంకటేశ్వర స్వామి**



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ . ఆగస్టు . 2 . (ప్రజా జ్యోతి ):** కంటోన్మెంట్ బోయినపల్లి లో ప్రసిద్ధ చెందిన వెంకటేశ్వర స్వామి ఆలయానికి శ్రావణ శనివారం భక్తులు పోటెత్తారు. ఉదయం 6 గంటల నుంచే స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. బోయినపల్లి ప్రాంతం తోపాటు బాలానగర్ , హస్మత్ పెట్ , ఓల్డ్ బోయినపల్లి భక్తుల ఆరాధ్య దైవంగా కొలుచుకునే వెంకటే శ్వర స్వామి దేవాలయం లో .ప్రతి ఏటా శ్రావణ మాస పూజలు నిర్వహిస్తూ శనివారం రోజున ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. తెల్లవారు జామునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకుడు పవన్ స్వామి అద్వర్యం లో అభిషేకం, వేదమంత్ర పారాయణం, వివిధ రకాల పూజాది కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారిని వెండి కవచంతో అలంకరణ చేయగా గర్భగుడి లో పచ్చని తోరణాలతో పందిరివేసి వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణతో స్వామి వారు భక్తులకు దర్శనం ఇచ్చాడు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి దర్శనం చేసుకున్నారు . కార్యక్రమం లో ఆలయ అర్చకులు దీపక్ స్వామి , శ్రీధర్ స్వామి , ఆలయ సభ్యులు నారాయణ , లక్ష్మణ్ , తదితరులు పాల్గొన్నారు

# పార్టీ ఫిరాయింపులకు పరాకాష్టకు బిఆర్ఎస్ కారణం కాదా

**జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి**



**మహేశ్వరం, ఆగస్టు 02,(ప్రజా జ్యోతి)** పార్టీ ఫిరాయింపులను పరాకాష్టకు తీసుకుపోయిందే కెసిఆర్ కదా అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా బిఆర్ఎస్ అధినేత కెసిఅర్ ఒంటెద్దు పోకడలను నచ్చని శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ నుండి నాడు కాంగ్రెస్ పార్టీ లో చేరితే కెసిఅర్ ఏమన్నాడు. రాజశేఖరరెడ్డి శాసనసభ్యులను సంతలో పశువులను కొన్నట్లుగా కొంటున్నాడు కేసిఅర్తాను అధికారం లోకి వచ్చాక తెలుగుదేశం, కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎస్,పి నుండే కాకుండా సిద్దాంతాలకు మారుపేరుగా చెప్పుకొనే కమ్యూనిస్టు పార్టీలనూ కూడ వదల్లేదు అసలు బీఆర్ఎస్ తప్ప మరో పార్టీయే ఉండకూడదనే అప్రజాస్వామిక, నియంత పోకడలతో కదా నానా ప్రయత్నాలు, ప్రలోభాలు చివరకు సైద్ధాంతిక నిబద్దత అని పదే పదే చెప్పుకునే పార్టీల సభ్యులను కూడా పొల్యూట్ చేసి, పార్టీ మార్పించి, లేదా కోవర్టులుగా మార్చుకునిఎన్ని, ఎన్నని, ఎన్నెన్నని ప్రలోబాలు, కుట్రలు,కుంతంత్రాలు చేసారు. 2014 లో కాంగ్రెస్ తరుపున 21 మంది ఎమ్మెల్యేలు అందులో ఏడుగురిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నుండి 15 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే అందులో 12 మందిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు, వైసిపి నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలను ఒక ఎంపిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. బిఎస్పి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిస్తే వారిని చేర్చుకున్నారు. ఎంపిల విషయానికి వస్తే కాంగ్రెస్ నుంచి నల్గొండ నుండి ఎంపిగా గెలిచిన గుత్తా సుంఖేందర్ రెడ్డిని, టిడిపి నుండి చామకూరా మల్లారెడ్డి ని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు.2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ ఎమ్మెల్సీలను బిఆం ‾ఎస్ లో చేర్చుకుని మండలినలో కాంగ్రెస్ లేకుండా చేసింది బిఆర్ఎస్ పార్టీ2018 లో ప్రజలు బిఅర్ఎస్ కి 88 సీట్లతో మంచి మెజా రిటీ ఇచ్చినా కెసిఅర్ పిరాయింపులు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 19 మంది గెలిస్తే 12 మందిని టిఅర్ఎస్ లో చేర్చుకున్నారు. తెలుగుదేశం నుండి ఇద్దరు గెలిస్తే వారిద్దిరినీ బిఅర్ఎస్ లో చేర్చుకున్నారు.ఇంత అప్రజాస్వామ్యకంగా వ్వవ రించి నేడు నీతులు మాట్లాడుతూ ఉప ఎన్నకలకూ సిద్దిం కావాలంటూ నిసిగ్గుగా ప్రజలను మభ్య పెట్టాలని చూస్తూన్నారు.అని పాండురంగా రెడ్డి అన్నారు.


# సిఐ రాఘవేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్

**శివగాళ్ళ యాదయ్య**



**మహేశ్వరం, ఆగస్టు 02,(ప్రజా జ్యోతి)**మహేశ్వరం నియోజకవర్గం పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి నూతనంగా వచ్చిన బాధ్యతలు చేపట్టిన సిఐ రాఘవేందర్ రెడ్డి ని మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివగాళ్ళ యాదయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మంఖాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు.ఏఎంసి డైరెక్టర్ శివగాళ్ళ యాదయ్య,8వవార్డు అధ్యక్షులు తొండిపల్లి గిరి, మాజీ ఉప్ప సర్పంచ్ కప్పల సుందరయ్య, తుక్కుగూడ మున్సిపల్ ఎస్సి సెల్ అధ్యక్షులు కప్పల రాజు, బరిగాళ్ల నర్సింహా, ఇందిరామ కమిటీ అధ్యక్షులు కామొల్ల మహేష్, బాకీ సాల్మన్, సభవత్ రాజు, బాకీ రాజ్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మార్కెట్‌లోకి హౌస్ ఆఫ్ మెక్ డోవెల్ సోడా యారీ జామ్




**బంజారాహిల్స్, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి) :** ఫ్రెండ్‌షిప్ డేను పురస్కరించుకొని దేశంలోని అతిపెద్ద బ్రాండ్ అయిన లైవ్ ఐపీ మార్కెట్‌లోకి హౌస్ ఆఫ్ మెక్ డోవెల్స్ సోడా యారీ జామ్‌ను ప్రవేశపెట్టింది. ఆకాశమే హద్దుగా కొత్త వేదికపై ఆవిష్కరించి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. దీనికి డియాజియో ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఫోర్ట్ఫోలియో హెడ్, ట్రైబ్ వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఫౌండర్, సీఈఓ శోభన్ షా మాట్లాడుతూ .. ఇది ఎంటర్‌టైన్‌మెంట్ సమయంలో కొత్త అనుభూతలను పరిచయం చేస్తుందన్నారు. యారీ జామ్ 36వేల అడుగుల ఎత్తులో మొట్టమొదటి జామ్‌తో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని గుర్తించిందని తెలిపారు. యారీ జామ్ ప్రతి ఎడిషన్ స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళుతుందన్నారు.

# పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)**

పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ లో మాన్సూన్ జిహెచ్ఎంసి స్పెషల్ డ్రైవ్" స్వచ్ఛభారత్ లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్ని జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాల్గొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వర్షాకాల సంబంధిత సమస్యలైన లెగసీ వ్యర్థాలు, నిర్మాణ శిథిలాలు, ఆకుపచ్చ వ్యర్థాల తొలగింపుపై దృష్టి సారించి ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను నిర్వహిస్తూ డ్రైవ్‌లో పారిశుధ్యం యొక్క వివిధ అంశాలను పరిష్కరించడానికి వివిధ విభాగాలు మరియు బృందాలు తో కలిసి పర్యటిస్తూ పసివాసులకు అవగాహన కల్పిస్తూ అదేవిధంగా అనంతరం స్కూల్ విద్యార్థులకు దోమల నివారణ, పరిశుద్ధ కార్యాలరామాల పై అవగాహనా కల్పించి, పిల్లలకు వారి తల్లిదండ్రుల సందేశం ఇవ్వవలసిందిగా తెలుపుతూ అందరూ తమ వంతు బాధ్యతగా పరిశుద్ధంపై శ్రద్ధచూపియాలని ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పరిశుభ్రత కోసం సహాయం సామూహిక ఉద్యమానికి నాయకత్వం వహిస్తూనే, మహాత్మా గాంధీ కలలు కన్నా పరిశుభ్రమైన భారతదేశానికి పరిశుభ్రమైన భారతదేశం నెరవేర్చాలని ప్రధానమంత్రి ప్రజలను ప్రోత్సహిం చారు. నరేంద్ర మోడీ సోషల్ మీడియా ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని ఎల్లప్పుడూ ప్రశ్నించారన్నారు. వ్యాప్తంగా పౌరులు నిర్వహిస్తున్న పరిశుభ్రత పనులను హైలెట్ చేయడానికి స్వచ్ఛభారత్ డ్రైవింగ్ లో భాగంగా మై క్లీన్ మై భారత్ కూడా ఏకకాలంలో ప్రారంభించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంఎచ్ఓ రజనీకాంత్, డిపిఓ స్వాతి, వెటర్నరీ శ్రీకాంత్,ఏఈ ఉదయ్ కిరణ్, శానిటరీ జవాన్ శేఖర్, రాంకీ నరసింహ రెడ్డి,జాషువా, విశాల్, ఉడుత లక్ష్మి, నాయకులు బుచ్చిరెడ్డి, నరసింహారెడ్డి గోవర్ధన్, కిషోర్, ఉత్తమ్, కృష్ణ రెడ్డి,అవినాష్,సత్యం, రాజ్ కుమార్,రామకృష్ణ ,అమరేష్,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిగిరిపురం అర్బన్ ఫారెస్ట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సిరిగిరిపురం గ్రామానికి చెందిన తడకల బాలకృష్ణ మృతి



**మహేశ్వరం, ఆగస్టు 02,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరిగిరిపురం అర్బన్ ఫారెస్ట్ సమీ పంలో రోడ్డు ప్రమాదంలో సిరిగిరిపురం గ్రామానికి చెందిన తడకల బాలకృష్ణ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సిరిగిరిపురం గ్రామానికి చెందిన బాలకృష్ణ తన ఫ్యాషన్ ప్లస్ బైక్ పై తుక్కుగూడ వెల్లి తిరిగివస్తుండగా సిరిగిరిపురం అర్బన్ ఫారెస్ట్ సమీపంలో కుక్క అడ్డు రావడం తో తప్పించబోయి అదుపుతప్పి ప్రమాదానికి గురై తలకి తీవ్ర గాయం కావడం వలన అక్కడికక్కడే మృతి చెందినాడు

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను కలిసిన బషీరాబాద్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు





**బషీరాబాద్ ఆగస్టు02 ప్రజా జ్యోతి** వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు, వృద్ధుల,వితంతుల చేయూత పెన్షన్ 4000 రూపాయలు పెంచాలని కోరుతూ మహా గర్జన సన్నాహక సభకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ శనివారం రోజు కొడంగల్ మురారి ఫంక్షన్ హాల్‌లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంలో బషీరాబాద్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొనిగిరి నరసింహులు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు పోతురాజు భీమప్ప, మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు రాజు గౌడ్, నరేందర్ గౌడ్ ,బషీరాబాద్ మాజీ సర్పంచ్ జయమ్మ నర్సింలు,దామరచెడ్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం, ఆశయం రిపోర్టర్ శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాముని బసప్ప, పోతురాజు వెంకటప్ప, బషీరా బాద్ శేఖర్ పబ్లిక్ రిపోర్టర్, ఎక్మాయి మహేష్,ఎల్లప్ప,రామని శ్రీనివాస్, డైరెక్టర్ గోపాల్, నగేష్ ,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను కలిసి శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది. బషీరాబాద్ మండలం నుంచి వికలాంగులు వృద్ధులు వితంతులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సభకు తరలి రావడం జరిగింది.

# 100 రోజుల ప్రణాళికలో మార్పుకు అభివృది

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**18వ డివిజన్ మంచన్ పల్లి కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**









**రాజేంద్రనగర్, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి** 100 రోజుల ప్రణాళికలో మార్పుకు అభివృద్ధి చేయ డానికి కృషి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజ కవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 18వ డివిజన్ మంచన్ పల్లి కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలి ంచి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పమన్నారు. ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యా లయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సము దాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాద య్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ వెంకటప్ప, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగారి అరుణ్ కుమార్**

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు**









**చేవెళ్ల ఆగస్టు 02(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యా ర్థులతో మాట్లాడి సమస్యలు తెలుసు కున్నారు. అనంతరం అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలన్నారు. చేవెళ్ల డివిజన్లో ప్రభుత్వ వసతి గృహాలు శిధిలవస్థలో ఉన్నాయని వాటికి నూతన భవనాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పెంచాలన్నారు. పాఠశాలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని వాటిని పరిష్కరించాలన్నారు. వసతి గృహాల్లో సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహా కార్యదర్శి చరణ్ గౌడ్ మణి గౌడ్ ఎండి అలీ బంటి తరుణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్స్ గ్రాండ్ విడుదల చేయించండితాండూరు ఎమ్మెల్యేకు పిఆర్టియు వినతి

**కలెక్టర్‌తో మాట్లాడిన తాండూర్ ఎమ్మెల్యే.**



**యాలాల్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మోడల్ స్కూల్ పనిచేస్తున్న స్కావెంజర్లకు వేతనాలు కోసం గ్రాండ్ నిధులు మంజూరు చేయించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని పిఆర్టియు నేతలు కోరారు. శనివారం యాలాల్ మండలం పిఆర్పియూ శాఖ ద్వారా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమి కోన్నత పాఠశాలలో పరిశుభ్రత మరుగుదొడ్ల నిర్వహణ మొక్కలను నీరు పోయడానికి సేవ భావంతో స్కావెంజర్లను నియమించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. వారికి మూడు నెలలు వేతనాన్ని స్కూల్ మెయింటెన్స్ నుంచి చెల్లించడం జరిగింది ని ఇంకా ఏడు నెలలకు సంబంధించిన గ్రాండ్ విడుదల కాలేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందించి వికారా బాద్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. స్కావెంజర్ గ్రాండ్ నిధులు మంజూరు చేయిం చేల చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్ ద్వారా గ్రాంట్ నిధులు మంజూరు చేసేలా చూస్తామని ఎమ్మెల్యే భరోసా అందించాడు. ఇందుకు పిఆర్టియు యాలాల్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి రాములు,శ్రీధర్ రెడ్డి, జి నర్సిరెడ్డి,ఎల్ నర్సిరెడ్డి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# మాభూమి మా పేరా చేయించండి

**కబ్జాలో ఉన్నప్పటికీ రికార్డులో ఎక్కకపోవడం విచారకరం**

**తాతల ఆస్తులు వారసులకే చెందే విధంగా చర్యలు తీసుకోండిలిబాధితులు రెవెన్యూ సదస్సులో ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసినప్పుడు కూడా పట్టించుకోని అధికారులు**








మోమిన్ పేట్ ఆగస్టు 2 ప్రజా జ్యోతి మా భూమి మా పేర చేయించాలని, కబ్జాలో మేమే ఉన్నప్పటికీ రికార్డులో లేకపోవడం విచారకరమని, తాతల నాటి ఆస్తులు వారసులకే చెందే విధంగా చర్యలు తీసుకోవాలని మోమిన్ పెట్ మండలంలోని దుర్గం చెరువు గ్రామానికి చెందిన పట్లోళ్ల బసప్ప, రాజు, పట్లోళ్ల హనుమంతు లు గురువారం ప్లకాడు లతో నిరసన తెలుపుతుండగా రెవెన్యూ సదస్సుకు వచ్చిన తహసిల్దార్ రవీందర్ కల్పించుకొని మీ సమస్య ఏమిటో రాతపూర్వకంగా తమకు సమాచారాన్ని ఇవ్వాలని చెప్పడంతో వారు శాంతించారు. ఈ సందర్భంగా పట్లోళ్ల బసప్ప వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దుర్గం చెరువు గ్రామంలో ఉన్న 216 సర్వే నంబర్లో 2.20 గుంటలు, 208 సర్వే నంబర్ లో 1.10 గుంటల భూమిని మా పేరా చేయించాలని తహసిల్దారును కోరారు. వారసత్వంగా మా తాతగారైన కోటప్ప పేరు మీద ఉన్న భూమి మా నాన్న అయినా పట్లోళ్ల రాజప్ప పేరు మీదికి రాకుండానే చన్ బసప్ప పేరు మీదికి ఎలా వచ్చిందో వివరించాలని వారు డిమాండ్ చేశారు. మేము చాలా రోజుల నుండి కబ్జాలో ఉన్నామని మాభూమి మా పేరు మీద వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దారును వేడుకున్నారు. దీనితో తహసిల్దార్ కల్పించుకొని రాతపూర్వకంగా రాసి ఇచ్చినట్లయితే రెవిన్యూ సిబ్బంది ద్వారా పంచనామ నిర్వహించి మీకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు ఉన్న దరఖాస్తులు 36 వచ్చాయని తాసిల్దార్ రవీందర్ తెలిపారు ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ గౌడ్ కు చెప్పినప్పటికీ కూడా పట్టించుకోలేకపోయాడు పట్టించుకోలేకపోయాడు అని గ్రామస్తులు తెలిపారు నాయకులుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంటనీరు పెట్టుకోకు నా చిట్టి చెల్లెమ్మ పాట

# సిడి ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడూరు మండలం (ప్రజా జ్యోతి) న్యూస్: పూడూరు మండలం మీర్జాపూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు సుభాష్ రాఖీ పర్వదినని పురస్కరించుకొని కంటనీరు పెట్టుకోకు నా చిట్టి చెల్లెమ్మ అనే పాట నువ్వు రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ యువత కళా ప్రతిభను వెలికి తీసే ఇలాంటి ప్రయత్నాలు అభినందనీయం అని కొనియాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జీవితంలో అన్నదమ్ములు భార్యాభర్తలు విడిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయని కానీ అన్నా చెల్లెలు అక్క తమ్ముడు విడిపోయిన బంధాలు ఈ సమాజంలో ఎక్కడ కనబడలేదని అన్నారు. ఇలాంటి పాటలు రాయడం పాడడం వంటి ఆలోచనలు రావడం గొప్ప విషయమని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# బషీరాబాద్ మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు ద్యావరీ నర్సిములు

**జిల్లా ఉపాధ్యక్షులు నరేంద్ గౌడ్**

**జిల్లా కోఆర్డినేటర్ రాజు గౌడ్**

**ఏకగ్రీవంగా ఎన్నిక.**



బషీరరాబాద్ (ఆగస్టు.02) ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజకవర్గంలో లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలోమహా గర్జన సభలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య చేతుల మీదగా బషీరాబాద్ మండలం వికలాంగులకు అధ్యక్షుడు ద్యావరి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు నరేంద్ గౌడ్, జిల్లా కోఆర్డినేటర్ రాజు గౌడ్ ను ఏకగ్రీవంగాఎన్నుకున్న పత్రాన్ని మండల అధ్యక్షులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వారు మాకు ఇట్టి పదవులు అప్పజెప్పినందుకు వారికి ప్రత్యేక ధన్య వాదాలు అన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న వికలాం గులకు వృద్ధులకు,వితంతులకు ఎటువంటి సమ స్యలు వచ్చిన ముందుండి సాయ సహకారాలు అందిస్తామని అన్నారు. మా సమస్యల గురించి పద్మశ్రీ అవార్డు గ్రహీత జాతీయ నాయకుడు మందకృష్ణ మాదిగ ఎంతో పోరాటం చేయడం జరిగింది ఇంతవరకు ఎవరు అడగనటువంటి పెన్షన్ల గురించి ప్రభుత్వానికి తెలపడం జరుగుతుంది కాబట్టి వారికి కూడా మా వికలాంగుల హక్కుల పోరాట సమితి నుంచి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన వికలాంగులు వృద్ధులు వితంతువులు తదితరులు పాల్గొన్నారు.

# నెలకొరిగిన పచ్చని చెట్లు

**మున్సిపల్ అధికారులుపై విమర్శలు**



తాండూరు ఆగస్టు 2ప్రజా జ్యోతి :- పెంచాల్సిన పచ్చని చెట్లను తాండూరు పురపాలక శాఖ అధికారులు నరి వేయడంతో పట్టణ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు అధికా రుల తీరుపై మండిపడుతున్నారు. ప్రతి ఏటా ప్రభుత్వం మొక్కలు ఉన్నట్టేందుకు ఏర్పాట్లు చేస్తారు. ఓ పక్క చెర్లను పెంచాలంటూ చెప్తున్న ఆ అధికారులే చెట్లు నరికేయమని చెప్పుతున్నారంటే ఏ మేరకు అర్థమవుతుందో అనేది ప్రశ్నార్థకంగా మారింది.. వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయం వెనుక భాగంలో గతంలో నాటిన ఆ చెట్లనే శనివారం నేలకొరిగేలా చేశారు . చెట్లు నరకడానికి ఎలాంటి అనుమతులు లేవని అధికారులు చెప్పడంతో చర్చనీయంశంగా మారింది.కోట్ల రూపాయలు వెచ్చించి మొక్కలు నాటేందుకు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం అవి ఎదిగే సమయంలోనే నరికి వేయిస్తుం డటంపలు విమర్శలకు తావిస్తోంది. పచ్చని చెట్లను నరకడంతో స్థానికులు కూడ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

# స్మశాన వాటికలో తాత మనవడు నివాసము

**జనహిత పాదయాత్రలో వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టు చారీ**

**మానవత్వం చాటుకున్న జర్నలిస్ట్స్ చారీ..**








పరిగి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి) : విధి నిర్వహణలో భాగంగా హైదరాబాద్ బ్యూరో నుండి పరిగి జనహిత పాదయాత్ర కార్యక్రమానికి వచ్చిన సీనియర్ జర్నలిస్ట్ చారీ పరిగి కొడంగల్ చౌరస్తా సమీపంలో గంగపుత్ర స్మశాన వాటికలో తల దాచుకుంటున్న వృద్ధుడు నారాయణ, ఇద్దరు ఆంజనేయులు మూగ బాలుడు, చిన్నారుల వివరాలు అడిగి తెలుసుకోగా సదరు బాధితులు చెప్పిన మాటలు విని చలించి జర్నలిస్ట్ చలించి పోయారు. ఇద్దరు చిన్నారులు వృద్ధుడుని ఆదుకుని 2వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి బట్టలు, పరుచుకోవడానికి జంకాలం, కప్పుకొవడానికి రగ్గు కొని యిచ్చారు. అంతటితో ఆగకుండా విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి జర్నలిస్ట్ తీసుకెళ్లడంతో స్థానిక రెవెన్యూ అధికారులను సీఎం ఆరా తీశారు. గంగపుత్ర స్మశానవాటిక వద్దకు వెళ్లిన రెవెన్యూ అధికారులు బాధితుల నుండి వివరాలు సేకరించి బాధితులకు ఉండడానికి ఇళ్లు, వృత్తి కోసం ఎలక్ట్రిక్ రిక్షా మంజూరు చేసినట్టు సమాచారం. ఇద్దరు చిన్నారుల విద్య కోసం ప్రత్యేక దృష్టి తీసికొని గురుకుల పాఠశాలలో స్థానిక అధికారులు అడ్మిషన్లు చేయించారు. డి ఆర్ డి ఏ అధికారి, మున్సిపల్ అధికారులు పర్యవేక్షించారు. వారికి పెన్షన్ వస్తుందా లేదా అనే విషయాన్ని కూడా పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి చెక్ చేశారు. ఒక్క పెన్షన్ డబ్బులతో జీవనం కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# సుల్తాన్ పూర్ గేటు దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు మృతి**



**పరిగి, ఆగష్టు 02 (ప్రజాజ్యోతి) :**పరిగి పట్టణం సుల్తాన్ పూర్ గేటు దగ్గర శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం సాయంత్రం అందాజ నాలుగున్నర గంటల ప్రాంతంలో బొంరాస్ పేట్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొడగంటి వెంకటయ్య (38) తండ్రి హనుమయ్య తోపాటు అతని భార్య కొడగంటి లక్ష్మీ (33) ద్విచక్ర వాహనం పైన పరిగి నుంచి కొడంగల్ వైపు వెళ్తుండగా మస్కటి గేటు వద్ద అటుగా వెళుతున్న డీసీఎం ని ఢీకొని ఆ డీసీఎం కిందకు పడిపోయారని అని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో కొడగంటి లక్ష్మి ప్రమాదం స్థలమలోనే మృతి చెందగా కొడగంటి వెంకటయ్య ను వికారాబాద్ హాస్పిటల్ తరలించగా అందాజ 8 గంటలకు వెంకటయ్య కూడా మరణించినట్టు ఈషా హాస్పిటల్ వికారాబాద్ వారు తెలిపినారు. మృతులు నాగిరెడ్డిపల్లి బొంరాస్పేట్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందినవారని, వారికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు సంతానం వున్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక

**హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ తరపున ఘన సన్మానం**



**పూడూరు మండలం (ప్రజా జ్యోతి )న్యూస్:** పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండలానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి పరిగి మండల వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనల్ సెక్రెటరీ శ్రీమతి జనగాం చందన వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో అనుసంధానంగా పనిచేసే ఆత్మ కమిటీ చాలా కీలకమైంది అన్నారు. ఈ కమిటీకి నాయకత్వం వహించేందుకు శ్రీనివాసరెడ్డి ముందుకు రావడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి శ్రమ దృఢ సంకల్పం ద్వారా మండల వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సేన్ , నడుల్ల వెంకట్ ముదిరాజ్ ,బుచ్చన్న జిల్లా ప్రధాన కార్యదర్శి, బి శివరాజ్ జిల్లా కార్యవర్గ సభ్యులు, సత్యనారాయణ రెడ్డి,జైపాల్ రెడ్డి,ఎంవీఎఫ్ రాములు, ఎండి గఫార్, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, నర్సింలు, శ్రీనివాస్, మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల బాగోగులే నా లక్ష్యం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని రైతుల వరకు తీసుకెళ్లడమైన ప్రథమ కర్తవ్యం అని అన్నారు. ఈ సందర్భంగా నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

# బిసి ధర్నాకు బయలుదేరి వెళ్లిన బడంగ్పేట్ బీజేపీ అధ్యక్షుడు వీర కర్ణ రెడ్డి




**మహేశ్వరం, ఆగష్టు 02, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం కేటాయిస్తూ చట్టం తీసుకు రావడం జరిగింది. కానీ 42 శాతం బీసీలకు కేటాయించిన దానిలో 10 శాతం ముస్లింలకు కేటాయించడం జరిగింది దీనిని పూర్తిగా ఖండిస్తూ పూర్తిగా ఏదైతే కామారెడ్డి డిక్లరేషన్ లో మీరు చెప్పినట్టు ప్రకారం 42 శాతం బీసీలకు ఇచ్చేవరకు మా ఉద్యమం ఆగదని అన్నారు. ముఖ్యమంత్రి కి భారత రాజ్యాంగం గురించి తెలియదు అని నేను అనుకోను 42 బీసీ శాతం ఏ విధంగా కేటాయిస్తారో చెప్పాలని భారత రాజ్యాంగం ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించకూడదు అని తెలియదా, ఈ 42 శాతం అనేది బీసీలను మభ్య పెట్టడానికి తప్ప దీని వల్ల బీసీలకు జరిగే న్యాయం ఏమైనా ఉన్నదా అని అడుగుతున్నాం అన్నారు.నిజంగా మీకు బీసీల మీద ప్రేమ ఉంటే తెలంగాణ క్యాబినెట్లో బీసీ మంత్రులు ఎంతమంది ?అమలు గాని హామీలను ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలు నిలదీస్తున్నారు.

అని బిసి 42 శాతం రిజర్వేషన్ను ముందేసుకుని ఇది బీసీ నాయకులతో మీరు ఆడుతున్న ఆటలు కావా అని అన్నారు.రోజు రోజుకు భారతీయ జనతా పార్టీకి ప్రజల ఆదరణను చూసి ఓర్వలేక భారతీయ జనతా పార్టీని బదిలాం చేసే కార్యక్రమమే తప్ప మీరు ఇంకా ఏమీ చేయలేరు ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు. రాబోవు రోజుల్లో జరిగే స్థానిక ఎన్నికల్లో గాని మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గాని భారతీయ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు

.నిజంగా కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి కి బీసీల మీద ప్రేమ ఉంటే 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింల 10 %ను తీసేయాలని కోరుకుంటూ, బీసీలకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ప్రధాన కార్యదర్శి దడిగ శంకర్, కోశాధికారి జనార్ధన్ రెడ్డి, నరేష్,బీసీ నాయకులు కుమారస్వామి చారి , కాటి కుమార్ , జీవి కోటేష్ , కందిగంటి సాయి, ఆర్ల శ్రీహరి, ఆంజనేయులు , గణేష్ కురుమ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 4వ వార్డులో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు 4వ వార్డులోని సిండికేట్ బ్యాంక్ కాలనీలో 17లక్షల రూపాయల కంటోన్మెంట్ బోర్డు నిధులతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతు బోర్డు సభ్యురాలు ఇచ్చిన హామీ మేరకు డ్రైనేజీ పనులు సకాలంలో ప్రారంభిస్తున్నందుకు నిర్మాణ పనుల పట్ల హర్షం వ్యక్తం చేసారు. అదే విదంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతు కాలనీలో నెలకొన్న అన్ని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ సహకారంతో నియోజకవర్గంలోని అన్ని వార్డులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. దేశంలో రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న ప్రాంతాలలో అన్నిటికెల్లా కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తామని



అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు అధ్యక్షులు సచిన్ ఖాన్కే,సీనియర్ నాయకులు విజయానంద్,టోపీ శంకర్,ప్రేమ్ కుమార్,రాజ్ మల్లేష్,కాలనీ ప్రెసిడెంట్ వీరేశం,రాఘవ రావు,సుధీర్ కులకర్ణి,టివి శర్మ,భిక్షం,రాఘవన్ తదితరులు పాల్గొన్నారు.

# జనహిత పాదయాత్ర కాదు
# జనహాత పాదయాత్ర

**మెతుకు ఆనంద్**



**పరిగి, ఆగష్టు 02 (ప్రజాజ్యోతి) :** పరిగిలో గురువారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనహిత పాదయాత్ర పైన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తో కలిసి శనివారం పరిగి లో మీడియా సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన అనంతరం గడిచిన 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పాలనలో ప్రగతి పథంలో నడిచిన తెలంగాణ రాష్ట్రం అన్ని వర్గాలకు సంక్షేమం అందిస్తూ ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని అన్నారు.ఎన్నికల్లో 6 గ్యారెంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ కాలం వెళ్ళదీస్తూ, ప్రజలను కొత్త నాటకాలతో మోసం చేస్తుంది అందులో ఒకటి ఈ పాదయాత్ర అని ఎద్దవచేశారు. పాదయాత్ర అంటే మాములు విషయమేం కాదు ఎన్నో అంశాలు ఇమిడి ఉంటాయి, పాదయాత్రకు అనుమతి అంత సులువేమీ కాదు, అలాంటిది చిటికెలో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్రకు అనుమతి ఎలా దొరికిందని సందేహం వ్యక్తం చేశారు.

మీనాక్షీ నటరాజన్ నిరాడంబరమైన వ్యక్తి తన కోసం రైల్వే స్టేషన్‌కు ఎవరూ రావొద్దని, తన బ్యాగ్‌లు ఎవరూ మోయాల్సిన అవసరం లేదని, తన దృష్టిలో పడేందుకు నేతలెవ్వరూ ప్రయత్నాలు చేయెద్దని.. ముఖస్తుతి, ఆర్భాటాలు తన వద్ద పనిచేయవని గట్టిగా చెప్పారని అందరికి తెలిసిన విషయం అని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మీనాక్షి నటరాజన్ మధ్య విభేదాలకు ఈ పాదయాత్ర మరింత ఆజ్యం పోసిందని, దీంతో పాదయాత్రను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్రగా మార్చారు అని అన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు, మీరు వాటిని పరిష్కరించండి చాలు అని హితవు పలికారు.

**పరీక్షలు మావి పత్రాలు మీవి**

కెసిఆర్ హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చింది, ఎగ్జామ్స్ నిర్వహించింది, రిజల్ట్స్ విడుదల చేసింది మా బిఆర్ఎస్ ప్రభుత్వం అని, ఎలాంటి ప్రక్రియ లేకుండా, చివర్లో పత్రాలు పంచితే అది మీ ప్రభు త్వం ఇచ్చినట్లు అవ్వదని అన్నారు. కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు పత్రాలు ఇచ్చి క్రెడిట్ తీసుకోవడం కాదు, మీకు చేతనైతే మీరు ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాల గురించి ఆలోచించండి అని అన్నారు. ప్రస్తుతం రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకావడం లేదు కాబట్టే ఈ పాదయాత్రలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్. మన రాష్ట్రం సీయం డమ్మీ అని త్వరలో సీయం ను మార్చే అవకాశం ఉందని సంకేతం ఇస్తున్నట్టుగా మీనాక్షి పాదయాత్ర ఉందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సైతం అనుకుంటున్నారని తెలిపారు. ఏదో సాధించామన్నట్టు తండోపతండాలుగా రోడు పైకి వచ్చి, రోడ్డు మొత్తాన్ని ఆక్రమించి, జనాలను ఇబ్బంది పెట్టడం తప్పా.. ఏ ఒక్క రైతును గాని, మహిళలను గాని, వృద్ధులను గాని, విద్యార్థులను గాని, నిరుద్యోగులను గాని కలిసింది లేదని అన్నారు. మీకు చేతనైతే గ్రామాల్లోకి వెళ్లి పాద యాత్ర నిర్వహించండి అని సలహా ఇచ్చారు. రైతులకు, నిరుద్యోగులకు,

విద్యార్థులకు, మహిళలకు మీరు చేసిన మోసాలకు గాను మీరు గ్రామాలలోకి ఎప్పుడు వస్తారా అని ఎదురు చూస్తూ ఉన్నారు, పొరపాటున మీరు గ్రామాలలోకి వెళ్తే మీ వైఫల్యాలకు, మీరు చేసిన మోసలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మీ నాయకులను తరిమి కొట్టి, మీ ప్రభుత్వానికి గుణపాఠాన్ని చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.

# తిరుమలగిరిలోని క్రిస్టియన్ సెమెట్రీని పునరుద్ధరించాలి



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని తిరుమల గిరిలో గల క్రిస్టియన్ సెమెట్రీని పునరుద్ధరించి క్రిస్టియన్ కమ్యూనిటీకి అప్పగించేందుకు కృషి చేయాలని కంటోన్మెంట్ డిఫెన్స్ ఎస్టేట్స్ అధికారిని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరారు.ఈ మేరకు శనివారం డిఇఓ అధికారి కార్యాలయంలో ఆయనతో క్రిస్టియన్ ఎదుర్కొంటున్న సమస్యను వివరించి నియోజక వర్గంలో నెలకొన్న పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ఎన్నో సంవత్సరాలనుండి సెమెట్రీ కోసం క్రిస్టియన్ కమ్యూనిటీ ప్రజలు కంటోన్మెంట్ బోర్డుకు ఎన్ని వినతి పత్రాలు అందజేస్తున్నా వారి సమస్య పరిష్కారం కాకపోవడంతో ఇబ్బందులకు గురవు తున్నారని ఆయనకు వివరించారు.వారు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యను వివరించి క్రిస్టియన్ కమ్యూనిటీ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు.ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని వారి సమస్యను పరిష్కరించి సెమెట్రీని వారికి అప్పగిం చాలని కోరారు.నియోజకవర్గంలో కంటోన్మెంట్ బోర్డు ద్వారా పరిష్కారం కావలసిన సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని ఆయనను కోరారు.డిఇఓ ను కలసిన వారిలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,కాంగ్రెస్ నాయకులు సంకి రవీందర్ లు ఉన్నారు.

## సేవలకు గాను చిరు కానుకగా ఫోటో ఫ్రేమ్ గిఫ్ట్ అందజేసిన మాజీ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి




**మహేశ్వరం, ఆగస్టు 02,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ 27 డివిజన్ ప్రగతి హిల్స్ కాలనీ వాస్తవ్యులు రాజు సాగర్, రాములు సాగర్ జిహెచ్ఎంసి వాటర్ డిపార్ట్మెంట్ వారు మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు స్థానిక మాజీ తాజా కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారిని వారి ఆఫీస్ నందు కలిసి వారు చేస్తున్న సేవలకు చిరు కానుకగా ఫోటో ఫ్రేమ్ గిఫ్ట్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ తనమీద ప్రేమాభిమానురాగాలతో మీ ఆశీస్సులు ఎప్పుడూ మాపై ఉండాలని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అన్ని దానాల కన్నా అన్నధానం గొప్పది

**అంబేద్కర్ ప్రజా సంగం జిల్లా కన్వీనర్, జర్నలిస్ట్ అధ్యర్యంలో**







**మోమిన్ పెట్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** శనేశ్వరుని ని కరుణా కటాక్షాలతో సర్వం సుభిక్షంగా ఉండాలని అంబేద్కర్ ప్రజా సంగం జిల్లా కన్వీనర్ బీజే వెంకటేష్, జర్నలిస్ట్ లక్ష్మన్ అన్నారు. శనివారం శ్రావణ మాసం సందర్బంగా మోమిన్ పేట్ మండలం ఎంకతల శనేశ్వర ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించు కున్నారు. శ్రావణమాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నసమర్పణ నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అన్న సమర్పణ గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు .ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చు కోవాలని సూచించారు. ప్రతి నెల స్వామిని దర్శించుకో వడం జరుగుతుందని వెల్లడించారు.